# 9

# క్రీస్తునందు తిరిగి ఐక్యంచేయబడుట

## (1 థెస్సలొనీకయులకు 4:13-18)

యేసు తిరిగి వస్తాడు! ఇది మిమ్ములను ఆశ్చర్యపరుస్తుందా? బహుశ కాకపోవచ్చు. ఇది క్రీస్తును గూర్చిన సువార్తలో ప్రధానమైన భాగము. ఒకవేళ నేను "యేసు నేడే వచ్చుచున్నాడు!" అని చెప్పినట్టయితే, బహుశ అది ఒక బలమైన స్పందనతో కోపము పుట్టించును, భయాన్ని గానీ లేదా అసౌకర్యమునుగానీ, లేదా సంతోషమును గాని కలిగించును.

యేసు తిరిగి రానున్నాడు అనేది 1 థెస్సలొనీకయుల యొక్క ప్రధానమైన చర్చనీయాంశం. ఇది ప్రతి అధ్యాయములోను ప్రస్తావించబడింది. బహుశ ప్రజలు యేసు రాకడ సంభవించునని నమ్మకయున్నారు గనుక నేడు యేసు రాకడను గూర్చి తరుచుగా బోధించబడుతుంది. చివరికి ఆయన వస్తాడని అంగీకరించినవారు కూడ దేవునికి అంగీకారమైన జీవితములను సాగించుటలేదు, వారు జీవించవలసిన ప్రకారము జీవించుచున్నట్టయితే యేసు వచ్చినప్పుడు ఎదుర్కొనవలసిన పర్యవసానం గూర్చి వారికి హెచ్చరించుట మన పనిగా మనము నమ్ముచున్నాము.

అయితే ఈ పత్రికలో, యేసు రాకడను గూర్చి చర్చించడానికి కారణాలుకావు. ఈ పత్రిక వ్రాయబడిన క్రైస్తవులు అప్పటికే యేసు రాకడయందు విశ్వసించియున్నారు. వాస్తవానికి, ఆయన రాకడను గూర్చి వారికిగల ఆశయే వారు క్రైస్తవులగుటకు ఒక కారణము; వారు క్రీస్తును ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉండాలనుకున్నారు. యేసు రాకడ సమయం ఆయనతోను మరియు యితర ప్రాంతములలో ఉన్న ఆయన సహోదరులతోను తిరిగి ఏకం చేయబడుటకు గల సమయమని వారు ఎరుగుదురు.

ఏది ఏమైనప్పటికి, యేసు రాకను గూర్చి వారు ఆలోచిస్తుండగా ఒక సందేహము వారి మనస్సులలో నిండియుండి వారిని దుఃఖములో ముంచింది. అప్పటికే చనిపోయినవారి యొక్క గమ్యమేమైయుండును? వారు ఈ గొప్ప ఐక్యతను కోల్పోవుదురా? పౌలు పత్రిక యొక్క ఈ చివరి భాగము కలవరముతో కూడిన ప్రశ్నకు సమాధానమిచ్చినది. దీని ప్రతిఫలమేమనగా, వారు యేసు రాకడను ఆనందముతో ఆశించవచ్చు.

యేసు రాకడను గూర్చి ఉత్తరాపేక్ష మనలను సంతోషముతోనింపినదా? మన ప్రతిస్పందన ఏమైయుండాలి? దీనిని నిర్ణయించులాగున మనము యేసు వచ్చునప్పుడు ఏమి జరుగునో మరియు దానికి మన వైఖరి ఏమైయుండవలెనో కనుగొనవలసిన వారమైయున్నాము.

### లోకము దుఃఖించినట్టు దుఃఖించకుడి (4:13)

థెస్సలొనీకయులు "నిద్రించినటువంటి" సహోదరులను గూర్చి చింతగలిగినవారై యున్నారు. లాజరు మరణము తరువాత మరణమును నిద్రించుటతో పోల్చుటను యేసును ఉపయోగించారు (యోహాను 11:11-14). అంతఃకరణమును నష్టపరచుకొనుట మరియు జీవిత వ్యవహారాల్లో పాల్గొనుటలోగల లోపముల మధ్య ఉన్న పోలికలను బట్టి యిలాగు

పోల్చడం జరిగింది. క్రైస్తవులు చనిపోయిన సహోదరుల క్షేమము మరియు గమ్యమును గూర్చి యింకను చింత కలిగియుండిరి.

చాలా మంది ప్రజలు మరణము ముగింపు – జీవితము యొక్క ముగింపు, కాబట్టి, అది సంబంధ బాంధవ్యాలకు, ఆశీర్వాదములకు, మరియు జీవితముతో వచ్చునటువంటి ప్రయోజనాల యొక్క ముగింపుగా నమ్ముదురు. ఈ జీవితము తర్వాత వీటిలో ఏదైనా కొనసాగుతుందనే నమ్మకము వారికి లేదు; వారి మట్టుకు మరణముతోనే అన్ని ముగిసినట్టుగా మరియు కోల్పోయినట్టుగా కనిపిస్తుంది. మరణమనేది క్రైస్తవుని యొక్క అన్ని ప్రయోజనాలకు ముగింపు కాదని (4:13), అయితే ఇది ఆశీర్వాదము మరియు నిత్యత్వ ప్రయోజనాలు పొందు కాలమునకు ప్రారంభమని పౌలును అతని జతపనివారును ఎరుగుదురు.

థెస్సలొనీకయా క్రైస్తవులు యేసు వచ్చినప్పుడు అప్పటికే చనిపోయిన తమ సహోదరులు యేసు రాకడవలనైన ఆశీర్వాదములను, ప్రయోజనములను కొల్పోవుదురని అనుకొనినట్టుగా కనిపించుచున్నది, కాబట్టి ఈ జీవితము తరువాత కూడ నిరీక్షణ కొనసాగుచుండునని వారికి తెలియజేయుటకు పత్రికలోని ఈ భాగం వ్రాయబడినది. క్రైస్తవులు, సమాధికి అవతల దొరుకు లాభమునందు విశ్వాసములేని ప్రపంచములో ఉన్నవారివలె దుఃఖించకూడదు.

నేడు మరణమనేది దుఃఖకరమైన సమయమని ప్రజల మధ్యగల ఒక సాధారణమైన తలంపు. మనము ఈ విధముగా స్పందించకూడదు, ఎందుకనగా మనము యేసునందు నిరీక్షణను కలిగియున్నాము.

### మరణము తరువాత జీవితముంది గనుక దుఃఖించకుడి (4:14)

"క్రీస్తునందు నిద్ర" అనే వాక్యభాగము అద్భుతముగా ప్రోత్సహించునది. క్రైస్తవులైన థెస్సలొనీకయులకు దీని అర్థమేమనగా, దేవుడు చనిపోయిన వారి సహోదరులను గూర్చి యింకను చింతకలిగి, వారిని లక్షపెట్టియున్నాడని. మొదటి శతాబ్దములోని యూదులతో మాట్లాడుతూ, విశ్వాసులు "అబ్రహాము రొమ్మున" యున్నారని యేసు చెప్పారు. యిది విశ్రాంతి మరియు ఆదరణ భావమును నమ్మకమైన యూదులకు తెలియజేయుచున్నది. మరణించిన క్రైస్తవుల గమ్యం ఏమైప్పటికీ వారు దేవుని సంరక్షణ క్రింద ఉన్నారని థెస్సలొనీకయులు ఎరుగుదురు.

దేవుడు మోషేతో, "తాను అబ్రహాము, ఇస్సాకు దేవుడను మరియు యాకోబు దేవుడను" అని చెప్పినప్పుడు (నిర్గమకాండము 3:6), యీ నమ్మకమైన యూదులు చనిపోయినప్పటికి యింకను జీవించుచున్నారని (మత్తయి 22:32) యేసు సూచించారు. దేవుడు జీవించుచున్నవారికి దేవుడు కాబట్టి, అబ్రహాము, ఇస్సాకు, మరియు యాకోబులు యింకను జీవించియున్నారు, మరియు దేవునిచే సంరక్షించబడుచున్నారు, మరియు పునరుత్థానమందు వారు మరలా వచ్చెదరు అని దీని అర్థం.

మరణము తరువాత కలుగు ఆశీర్వాదముల నిరీక్షణ యొక్క తాళపు చెవిని థెస్సలొనీకయులు కలిగియున్నారు; ఆయన రాకడయందు యేసును కలుసుకొనుటకు వారు నిశ్చయించుకొన్నారు (4:14)! యేసు ఒకప్పుడు మృతుడైనను నేడు జీవించుచున్నాడు. ఈ క్రైస్తవులు మృతుల పునరుత్థానమును విశ్వసించిరి: దేవుడు యేసును మృతులనుండి లేపి తన వాగ్దానమును నెరవేర్చినట్లే, ఆయన సహోదరులు మరియు సహోదరిలకు వాగ్దానము చేసిన

మేలులను ఆనందించునట్లు వారిని కూడా మృతులలోనుండి లేవనెత్తుననే విశ్వాసమును వారు కలిగియుండిరి.

మరణమనేది నిరీక్షణకు ముగింపు అని మనమనుకొనుచున్నామా, లేక క్రైస్తవులు చనిపోయినప్పుడు వారి విషయంలో కూడ అదే జరుగునన్నట్టుగా వ్యవహరించుచున్నామా? మనము కూడ చనిపోయినప్పుడు మనము కోల్పోయే వాటిని గూర్చి మాత్రమే ఆలోచించుచున్నామా, అందునుబట్టి మరణమును బీతి కలిగించేదిగా భావించుచున్నామా? మరణము తరువాత ఏముందా అని మనము భయపడుచున్నామా? పౌలు ఫిలిప్పీయులకు ఈ విధముగా చెప్పాడు, "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము"; "నేను వెడలిపోయి క్రీస్తుతో కూడనుండవలెనని నాకు ఆశయున్నది, అది నాకు మరి మేలు" (ఫిలిప్పీయులకు 1:21, 23) "చనిపోవుట నాకు మేలు" అని ఆయన అర్థమని మనము చెప్పవచ్చు. సాధారణముగా మరణమును చూసే విధానము యిది కాదు! మరణములో ఆయన ముందుగా సిద్ధపరచినవాటియందు ఆనందము కొరకు మరియు దేవునియందలి విశ్వాసముతో మరణమును ఎదురుచూచుట అనేవి క్రైస్తవుని పరిపూర్ణతకు సూచనలు.

వాస్తవానికి, యేసు పునరుత్థానము ద్వారా దేవునియందు నమ్మకము కలిగియుండుట, మరణ భీతిని జయించుటకు ఏకైక మార్గము. నాస్తికులు మరణమనగా వారు కలిగియున్నదంతా కోల్పోవుట అనే ఉత్తరాపేక్షను కలిగియుండిరి; వారు ఆశించడానికి ముందు ఏదియు లేదు. జీవితం ముగించిన తరువాత జరుగబోవుదానిని గూర్చి సందేహాలను మరియు భయాలను సందేహవాదులు కలిగియున్నారు. అయితే కేవలము దేవునియందు తమ నమ్మకమును ఉంచినవారు మాత్రమే ఈ జీవితము ముగిసిన తరువాత రాబోవు ఆశీర్వాదములను గూర్చిన ఖచ్చితమైన అవగాహన కలిగియుండగలరు!

## మృతులు యేసు రాకడలో పాలుపొందుదురు గనుక దుఃఖించకుడి (4:15, 16)

యేసు రాకడయందు కొంతమంది క్రైస్తవులు జీవించియుందురు అన్న వాస్తవము యొక్క అర్థము అప్పటికే మృతులైనవారు ఆయన రాకడ యొక్క ప్రయోజనాలను కోల్పోవుదురు లేదా అందుకొనలేరు అని దీని అర్థము కాదు. క్రీస్తునందు మృతులైనవారు ఆయన మరలా వచ్చిప్పుడు ఆయనతో ఉందురు (4:15, 16).

యేసు రాకడను గూర్చిన మూడు వివరాలు 15 మరియు 16 వచనాలలో భయలుపరచబడ్డాయి. మొదట, ప్రభువు పరలోకమునుండి దిగివచ్చును. ఆయన పరలోకమునకు వెళ్ళుచుండగా, వారు ఆకాశమువైపు తేరి చూచుచుండరి; అప్పుడు ఆయన శిష్యులకు యీలాగా చెప్పబడింది, "-గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొస్తలుల కార్యములు 1:11). ఆయన మన వద్దనుండి వెడలిపోవుటకు వాగ్దానము చేయబడినట్టు ఆయన యొక్క రాకడ కూడ ఖచ్చితముగా జరుగునని వాగ్దానము చేయబడినది. థెస్సలొనీకయులు దీనిని విశ్వసించిరి; ఇది సువార్తలో భాగము మరియు వారు క్రైస్తవులగుటకు గల కారణము (1:10).

రెండవదిగా, ప్రధాన దూత శబ్దము, మరియు దేవుని బూర మ్రోగును. యేసు రాకడ

బిగ్గరగా ప్రకటించబడును. మృతలైనను లేక సజీవులైనను ఎవరు దానిని తప్పించుకొనలేరు! కొన్ని మతసంబంధమైన గుంపులవారు యేసు రాకడ సమయమును తీసుకోనట్టు ప్రకటించుచుండిరి; ఎటువంటి ప్రత్యక్షమైన రాకడ జరుగకయుండినప్పుడు, యేసు రహస్యముగా వచ్చినట్టు ప్రకటించుకొనిరి. ఈ బోధ దేవుని వాక్యమునుండి వచ్చినది కాదు. యేసు రాకడ అందరికి స్పష్టముగా తెలియును. విశ్వాన్ని సృష్టించే మరియు నియంత్రించే శక్తి “ఆయన కార్యములలో స్వల్పములు ...” (యోబు 26:14) అని చెప్పబడినది! యేసు రాకడను ప్రకటించడానికి దేవుడు సమస్త లోకము దృష్టిని చాలా సులువుగా చూరగొనును.

మూడవదిగా, మృతులైనవారు లేతురు. ఇది ప్రారంభ శతాబ్దమున అపొస్తలుల బోధలోని చర్చనీయాంశం. మనము దీనిని అపొస్తలుల కార్యములు 4:33లో, “ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి” అని చదువుతాము. ఇది యేసు యొక్క దైవత్వమును నిరూపించిన ముగింపైయున్నది. కేవలము దేవుడు మాత్రమే యేసును జీవింపచేసియుండవచ్చు. యేసు “మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపించబడెను” (రోమీయులకు 1:4). యేసు పునరుత్థానమునుబట్టి, మనము ఆయన యొక్క పునరుత్థానములో పాలుపంచుకొనినట్లే, క్రైస్తవులు మరణము తరువాత నిత్య జీవితములో పాలుపొందుటకు ఎదురు చూడవచ్చు. “ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించము గాని నిమషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పుపొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము” (1 కొరింథీయులకు 15:51, 52) అని మనము చదివియుంటిమి. క్రీస్తునందు మృతులైనవారు అక్షయమైన శరీరాలు పొందుటకు లేపబడుదురు అనేది ఈ కడవరి ఐక్యపరచబడడములోని మొదటి భాగమైయుంది. అటు తరువాత వారు యేసుతో నిత్యత్వమును అనుభవించెదరు.

### సజీవులు మరియు లేపబడినవారు ఏకమగుదురు గనుక దుఃఖించకుడి (4:17)

క్రీస్తునందు మృతులైనవారిని గూర్చి జాగ్రత్త తీసుకొన్నవారై, దేవుడు సజీవులైనవారు లేపబడిన పరిశుద్ధులతో కూడ తనతో నిత్యము ఉండునట్లు సజీవులైన వారిని కూడ బద్రపరచును (4:17). ఈ వచనము యేసుతో ఏకం చేయబడుట ఆకాశమండలమున “మేఘముల మీద” జరుగును అని వర్ణించి, యేసు రహస్యమందు వచ్చుననే ఆలోచనను తప్పు అని నిరూపించును. అంతేకాక యేసు మరలావచ్చి తన రాజ్యమును స్థాపించుననే ఆలోచనను కూడ వాస్తవముకాదని దీని యొక్క అర్థమైయున్నది. పరిశద్ధులు ఈ భూమిపైనే నిత్యత్వమును గడపాలని దేవుడు సంకల్పము చేసియుండలేదు.

“ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, భూమియు దానిమీదనున్న కృత్యములు కాలిపోవును” (2 పేతురు 3:10బి, డి) అని మనకు హామీ చేయబడింది. మనము యిక్కడే ఈ భూమిపైనే స్థిరపడాలని ఎదురుచూచుటలేదు, ఎందుకనగా “మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము” (ఫిలిప్పీయులకు 3:20). యేసు వచ్చినప్పుడు దేవుడు మనకొక, నూతన, నిత్యమైన గృహము యివ్వాలని మనము కోరుకొనుచున్నాము. పేతురు ఈ విధముగా

చెప్పాడు, “అయినను మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశములకొరకును క్రొత్త భూమికొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును” (2 పేతురు 3:13).

## దుఃఖించక మీ సహోదరులను ఓదార్చుడి (4:18)

థెస్సలొనీకయాలోని క్రైస్తవులు మృతులైన తమ సహోదరులకొరకు ఎటువంటి భవిష్యత్ ఉంచబడినదోయని చింతకలిగన వారైయున్నారు. యిప్పుడు ఆ వాస్తవమైన పరిస్థితి వారికి వివరించబడింది. మృతులైనవారు యేసుతో ఏకం చేయబడే అవకాశమును కోల్పోయియుండలేదు అని ఆలోచిస్తూ వారు మృతులైనవారిని గూర్చి దుఃఖపడకయుందురు. వారు ఈ సహోదరులతోను మరియు యేసుతోను ఏకంచేయబడుదురు; వారు కలసి దేవుని యొక్క నిత్యత్వపు ఆశీర్వాదములను అనుభవించెదరు (4:18).

కేవలము క్రైస్తవులు మాత్రమే మరణము తరువాత జీవితమును గూర్చిన ఖచ్చితమైన నిరీక్షణను కలిగియుండిరి. క్రీస్తు అనుచరులముగా, మరియు ఆయన పునరుత్థానమునందు విశ్వసించినవారముగా మనతోటి క్రైస్తవుల ఆలోచనలు మరణము వైపు తిరిగినప్పుడు వారిని ఓదార్చవచ్చు - వారి సొంత మరణం లేక సహోదరుడు లేదా సహోదరి యొక్క మరణం సంభవించినప్పుడు కూడ.

## ముగింపు

యేసు రాకడను గూర్చిన బయలుపరచబడిన సత్యము దేవునితో సరిగా యుండినవారికి భద్రతను మరియు ఓదార్పును తెచ్చును. ఈ క్రైస్తవులు అనుభించినట్టే క్రైస్తవ జీవితము అనేక ఒత్తిళ్ళను మరియు ఆందోళనను కలిగియున్నది; కానీ యేసు వచ్చినప్పుడు ప్రతి సమస్యయు ముగియును.

మన గూర్చి ఏమిటి? యేసు రాకడ మన సమస్యలను తీర్చునా? దేవుని సందేశమేమనగా “ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు ... ; వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు” (ప్రకటన 14:13). యేసు రాకడ లేదా ఆ సమయమునకు ముందు జరిగిన మరణమైన మీకు విశ్రాంతి మరియు సమాధానము తెచ్చులాగున జీవించండి! ఈ ఆలోచన దుఃఖములోయున్న మీ సహోదరులను ఏదో ఒక రోజు ఓదార్చును గనుక జీవించుడి!